# పంచారామాలు

పురాణ కథల ప్రకారం సుబ్రహ్మణ్య స్వామి, తారకాసురుడిని సంహరించినప్పుడు అతని మెడలో ఉన్న శివలింగం ఐదు భాగాలుగా పిరిగి, ఐదు ప్రదేశాలలో పడింది అని, ఆ క్షేత్రాలలే పంచారామాలుగా ప్రసిద్ధి చెందినాయి అని ప్రతీతి.

ఆ ప్రదేశలు వరుసగా

- అమరారామం,
- ద్రాక్షారామం,
- కుమారారామం,
- భీమారామం,
- క్షీరారామం.

అమరావతి వద్దనున్న అమరారామం. ఇక్కడ స్వామి అమరేశ్వరుడుగా వెలసాడు. కృష్ణాతీరంలోని అమరావతి పట్టణంలో వెలసిన ఈ స్వామి ఇంద్రుడు ఇతర దేవతల చేత కొలవబడిన స్వామి అని ప్రసిద్ధి. అమరావతి పట్టణ నామం కూడా ఇంద్రుడి పట్టణ నామధేయమే. ఇక్కడి పాలరాతి శివలింగం 15 అడుగుల ఎత్తులో అమిత తేజస్సుతో ధగద్ధగాయమానంగా వెలుగుతూ ఉంటుంది.



PDF created with pdfFactory trial version www.pdffactory.com

రెండవది ద్రాక్షారామం. తూర్పు గోదావరి జిల్లా రామచంద్రాపురంకి నాలుగు మైళ్ళ దూరంలో ఉన్న ఈ ప్రదేశం దక్షిణ కాశీగా పిలవబడుతూ ఉంటుంది. స్వామి ఇక్కడ భీమేశ్వర స్వామి గా వెలసాడు. పశ్చిమ భాగ ద్వారం దగ్గర ఉన్న ఒక శివలింగం మరియు గుడిలో ఉన్న రుద్ర తీర్థం బావిలో ఉన్న నీళ్ళు రోజూ కాశీ ప్రయాణం చేసి వస్తాయి అని ప్రతీతి. ఇక్కడి అమ్మ వారి పేరు మాణిక్యాంబ.

  

మూడవది కుమారారామం. గోదావరీ నదీమ తల్లి తీరంలో ఉన్న కోటిపల్లి ఇక్కడి రాజ రాజేశ్వరీ సహిత సోమేశ్వర స్వామి వారికి ఆలవాలం అయ్యింది. మన రాష్ట్రంలో మహాశివరాత్రి ఉత్సవాలకి శ్రీశైలం తరువాత అంత పేరు పొందిన ప్రదేశం ఈ కోటిపల్లి.

  



PDF created with pdfFactory trial version www.pdffactory.com

నాలుగవది భీమారామం. ఈ క్షేత్ర విశేషాలు ఎవరికనా తెలిస్తే పంపించమని విన్నపము.

ఐదవది క్షీరారామం. పశ్చిమ గోదావరి జిల్లాలోని నరసాపురం దగ్గరలోని పాలకొల్లు ఇక్కడ వెలసిన రామలింగేశ్వరస్వామి లేక క్షీరరామేశ్వర స్వామి వారికి నెలవు అయ్యింది. ఇక్కడి క్షీర పుష్కరిణిలో స్నానం చేస్తే సకల పాపాలు పోతాయి అని ప్రతీతి. రాముల వారు ఇక్కడ స్వామి వారిని పూజించారు అని కథ ప్రచారంలో ఉన్నది.





అదండీ పంచారామాల విశేషాలు.ఇక్కడ లేనివి మీకు తెల్సిన ఇతర విశేషాలు ఏవన్నా ఉంటే పంపించమని విన్నపము.

Keywords: panchArAma, panchArAmamulu, drAkshArAmam, kOTipalli, pAlakollu, bhImESwara swAmi, rAmalingESwara swami, mANikyAmba, bhImArAmam, kumArArAmam, kshIrArAmam, ksheeraarAmam, amarArAmam, amarAvati



PDF created with pdfFactory trial version www.pdffactory.com